# మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ

పంచాయితీ రాజ్ వ్యవస్థను 1960-1980 మధ్య మూడు భాగాలుగా విభజించవచ్చు...

1. 1960-1977 వరకు పంచాయితీ రాజ్ వ్యవస్థ
2. అశోక్‌మెహతా కమిటీ సిఫారసులు (1977-78)
3. 1978-1990 సంవత్సరాల మధ్య పంచాయితీ రాజ్ వ్యవస్థ

## 1.1960-1977 కాలం

ఈ కాలంలో పంచాయిత్ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి కొన్ని కమిటీలు ఏర్పడ్డాయి. ఆ కమిటీలు, వాటి అధ్యక్షులు..

## 2. అశోక్‌మెహతా కమిటీ (1977-78)

పంచాయితీ రాజ్ వ్యవస్థను అభివృద్ధి పరచడానికి ఈ కమిటీ ఏర్పడింది

- జనతా ప్రభుత్వం డిసెంబర్ 1977న ఈ కమిటీని నియమించింది
- కమిటీకి అధ్యక్షుడు అశోక్‌మెహతా, 30 మంది సభ్యులు
- నివేదికను 132 సిఫార్సులతో ఆగస్టు, 1978న కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు

## సిఫార్సులు

- రెండంచెల పద్ధతిని ఏర్పాటు చేయాలి. మండల స్థాయిలో మండల పంచాయితీ, జిల్లాస్థాయిలో జిల్లా పంచాయితీలను ఏర్పాటు చేయాలి
- జిల్లాను మొట్టమొదటి ప్రాతిపదికగా తీసుకోవాలి
- జిల్లా పంచాయితీ, పంచాయితీ వ్యవస్థలో కార్యనిర్వాహక సంస్థగా ఉండాలి
- రాజకీయ పార్టీలలో అధికారులు పాల్గొనవచ్చు
- పంచాయితీ సంస్థలలో ఆడిట్ తప్పనిసరి
- ప్రభుత్వం పంచాయితీ రాజ్ సంస్థలను రద్దు చేయరాదు
- న్యాయ పంచాయితీలను పంచాయితీ రాజ్ సంస్థల నుంచి వేరు చేయాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పంచాయితీ రాజ్ ఎన్నికలను నిర్వహించాలి
- అభివృద్ధి కార్యక్రమాలను, విధులను జిల్లా పంచాయితీకి బదిలీ చేయాలి
- స్వచ్ఛంద సేవాసంస్థలు ప్రజలను చైతన్యపరచడంలో తగు పాత్రను పోషించాలి
- పంచాయితీ రాజ్ వ్యవస్థలను మెరుగుపరచడానికి రాష్ట్రంలో మంత్రిని నియమించాలి
- జనాభా ప్రాతిపదికన పంచాయితీ వ్యవస్థలలో షెడ్యూల్డ్ కులాలు, తరగతులకు సీట్లు కేటాయించాలి
- జనతా ప్రభుత్వం పడిపోవడం, కాలయాపన తదితర కారణాల వల్ల ఈ కమిటీ సిఫార్సులు అమలుపరచలేదు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు..

**1. న్యాయ పంచాయితీల అధ్యయన కమిటీకి అధ్యక్షుడు?**

ఎ) జి.ఆర్. రాజగోపాల్ బి) సి. రామగోపాల్
సి) డి. హరగోపాల్ డి) దయా చౌబె

**2. పంచాయిత్ రాజ్ శిక్షణ కేంద్రాల కమిటీ ఏ సంవత్సరంలో ఏర్పడింది?**

ఎ) 1967 బి) 1966 సి) 1968 డి) 1969

**3. కమ్యూనిటీ డెవలప్‌మెంట్, పంచాయిత్ రాజ్ కమిటీకి అధ్యక్షులు?**

ఎ) సంతానం బి) మిశ్రా
సి) దయా చౌబె డి) ఖన్నా

**4. 64వ సవరణ బిల్లును లోక్‌సభ ఎప్పుడు ఆమోదించింది?**

ఎ) సెప్టెంబర్, 1989 బి) ఆగస్టు, 1989
సి) సెప్టెంబర్ 1988 డి) ఆగస్టు 1988

**5. సరైన సమాధానాన్ని గుర్తించండి?**

ఎ) సి.నర్సింహం కమిటీ అధికారులకు పాలనలో తగిన పాత్ర కల్పించాలి
బి) విఠల్‌రావు కమిటీ మండల స్థాయికి ప్రాముఖ్యత కల్పించింది
సి) ఆంధ్రప్రదేశ్ మొట్టమొదట మూడంచెల పద్ధతిని మెదక్‌లో ఏర్పాటు చేశారు
డి) పంచాయితీరాజ్ వ్యవస్థను అశోక్‌మెహతా కమిటీ పునరుద్ధరించింది

**6. రాజకీయపార్టీల సమవేశాల్లో అధికారులు పాల్గొనవచ్చని ఈ కమిటీ సిఫారసు చేసింది?**

ఎ) సింఘ్వీ కమిటీ బి) రావు కమిటీ
సి) మిశ్రా కమిటీ డి)అశోక్‌మెహతా కమిటీ

**7. కింది వాటిలో జి.వి.కె. రావు ప్రతిపాదించిన సిఫార్సు కానిది?**

ఎ) జిల్లా స్థాయికి ప్రాముఖ్యత
బి) జిల్లా అభివృద్ధి అధికారి పోస్టును ఏర్పాటు చేయాలి
సి) ఎన్నికలు క్రమంగా జరపడం
డి) రెండంచెల పద్ధతిని ఏర్పాటు చేయడం

**8. పంచాయితీ సంస్థలను రాజ్యాంగ బద్ధంగా చేయాలని సూచించిన కమిటీ?**

ఎ) జి.వి.కె. రావు కమిటీ

SAKSHI

బి) పి.వి. నర్సింహరావు కమిటీ

సి) ఎల్.కె. సింఘ్వీ కమిటీ

డి) వి.పి. సింగ్ కమిటీ

**9.74వ సవరణ బిల్లును ఎవరి కాలంలో ప్రవేశపెట్టారు?**

ఎ) వి.పి. సింగ్ బి) నర్సింహరావు

సి) రాజీవ్‌గాంధీ డి) వాజ్‌పేయి

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | B | C | B | B | D | D | C | A |

| ఆంధ్రప్రదేశ్‌లో కమిటీలు – పంచాయిత్ రాజ్ వ్యవస్థలు | | |
|---|---|---|
| కమిటీ | సిఫార్సు | సంవత్సరం |
| ఎం.పి. పాయ్ కమిటీ | బ్లాకు స్థాయిని తగ్గించాలి | 1965 |
| రామచంద్రారెడ్డి | ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలి | 1965 |
| ఎం.టి. రాజు కమిటీ | రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ | 1968 |
| జె. వెంగళరావు కమిటీ | జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్‌కు ముఖ్య కార్యనిర్వాహకుడిగా ఉండాలి | 1969 |
| సి. నర్సింహం కమిటీ | పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు పంచాయితీరాజ్ సంస్థలకు దూరంగా ఉండాలి | 1969 |
| సి. నర్సింహం కమిటీ | మహారాష్ట్ర పద్ధతిని పాటించాలి | 1981 |
| విఠలరావు కమిటీ | మండల్ ప్రజాపరిషత్‌ను నెలకొల్పాలి | 1993 |

| కమిటీ | సంవత్సరం | అధ్యక్షుడు |
|---|---|---|
| పంచాయిత్ గణాంకాల కమిటీ | 1960 | వి.ఆర్. రావు |
| పంచాయిత్‌లు, పరపతుల గ్రూపుల పనితీరు కమిటీ | 1961 | ఎస్.డి. మిశ్రా |
| పంచాయిత్ రాజ్ పాలన స్టడీ టీం | 1961 | వి. ఈశ్వరన్ |
| న్యాయ పంచాయిత్‌ల స్టడీ టీం | 1962 | జి.ఆర్. గోపాల్ |
| పంచాయిత్ రాజ్ వ్యవస్థలలో బడ్జెట్, అకౌంటింగ్ విధాన స్టడీ గ్రూప్ | 1963 | రామకృష్ణయ్య |
| పంచాయిత్ రాజ్ ఆర్థిక స్టడీ టీం | 1963 | కె. సంతానం |
| పంచాయిత్ రాజ్ ఎన్నికల కమిటీ | 1965 | కె. సంతానం |
| పంచాయిత్ రాజ్ వ్యవస్థలపై ఆడిట్, అకౌంట్స్ స్టడీ టీం | 1965 | ఆర్.కె. ఖన్నా |
| పంచాయిత్ రాజ్ శిక్షణ కేంద్రాలు | 1966 | జి. రామచంద్ర |
| భూ సంస్కరణలను అమలు చేయడంలో సమాజ వికాస్ ఏజెన్సీలు పంచాయిత్ రాజ్ వ్యవస్థల అధ్యయన కమిటీ | 1969 | వి. రామనాధన్ |
| సమాజ వికాస్, పంచాయిత్ రాజ్‌లపై 5వ పంచవర్ష ప్రణాళిక వర్కింగ్ గ్రూప్ కమిటీ | 1972 | ఎస్.రామచంద్రయ్య |
| సమాజ్ వికాస ప్రయోగం, పంచాయితీ రాజ్ | 1976 | దయాచౌబె |

SAKSHI

## 1978 నుంచి 1990 వరకు పంచాయితీ రాజ్ వ్యవస్థ

పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఈ కాలంలో జి.వి.కె. రావు కమిటీ, ఎల్.కె.సింఘ్వీ కమిటీలను ఏర్పాటు చేశారు. 64వ సవరణ బిల్లు, వి.పి.సింగ్, పి.వి.నరసింహారావు ప్రభుత్వాలు పంచాయితీ రాజ్ వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి సమావేశాలు నిర్వహించాయి.

**జి.వి.కె. రావు కమిటీ**: గ్రామాభివృద్ధిని పెంపొందించడానికి, పేదరికాన్ని నిర్మూలించడానికి జి.వి. కె.రావు కమిటీని ఏర్పాటు చేశారు. 1985లో ప్లానింగ్ కమిషన్, జి.వి.కె రావును ఈ కమిటీకి అధ్యక్షుడిగా నియమించింది.

## సిఫార్సులు

- జిల్లా స్థాయి వ్యవస్థకు ప్రాధాన్యం కల్పించాలి
- పంచాయితీ రాజ్ వ్యవస్థలోని జిల్లా పరిషత్, గ్రామ పంచాయితీ వ్యవస్థలకు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో, ప్రణాళికల అమలు, నిర్వహణలో తగిన అధికారాలు కల్పించాలి
- అధికార వికేంద్రీకరణ కోసం కొన్ని ప్రణాళిక విధులను జిల్లా స్థాయి ప్రణాళిక విభాగాలకు బదిలీ చేయాలి
- జిల్లా అభివృద్ధి అధికారి పోస్టును ఏర్పాటు చేయాలి
- పంచాయితీ రాజ్ వ్యవస్థలో క్రమం తప్పకుండా ఎన్నికలు జరపాలి

## ఎల్.కె. సింఘ్వీ కమిటీ (1986)

రాజీవ్‌గాంధీ ప్రభుత్వ కాలంలో పంచాయితీ వ్యవస్థను పునరుద్ధరించాలనే ఉద్దేశంతో 1986లో సింఘ్వీ కమిటీ ఏర్పాటైంది. ఎల్. ఎం. సింఘ్వీ ఈ కమిటీకి అధ్యక్షుడు.

## సిఫార్సులు

- పంచాయితీ రాజ్ సంస్థలు రాజ్యాంగ బద్ధంగా ఉండాలి
- న్యాయ పంచాయితీలను ఏర్పాటు చేయాలి
- గ్రామాలను పునరుద్ధరించాలి
- గ్రామ పంచాయితీలకు ఆర్థిక వనరులను కేటాయించాలి
- జ్యుడీషియల్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలి

## 64వ సవరణ బిల్లు (1989)

- సింఘ్వీ సిఫార్సుల ఆధారంగా రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 1989 జూలైలో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టింది
- లోక్‌సభ 1989 ఆగస్టులో బిల్లును ఆమోదించింది
- రాజ్యసభ ఆమోదం పొందలేదు

## వి.పి. సింగ్ ప్రభుత్వం (1990)

- 1990 జూన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల సమావేశంలో పంచాయితీ రాజ్ బిల్లును ప్రవేశపెట్టడానికి ఆమోదించారు
- లోక్‌సభలో 1990 సెప్టెంబర్‌లో 74వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు
- నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పడిపోవడం, కాలయాపన వల్ల బిల్లు ఆమోదం పొందలేదు.

## పి.వి. నరసింహారావు ప్రభుత్వం (1992)

- ప్రధానమంత్రి నరసింహారావు 1991 సెప్టెంబర్‌లో లోక్‌సభలో 72వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు
- లోక్‌సభ ఆ బిల్లును 1992, డిసెంబర్ 22న ఆమోదించింది
- రాజ్యసభ కూడా ఆ బిల్లును 1992, డిసెంబర్ 23న ఆమోదించింది
- 17 రాష్ట్రాలు కూడా బిల్లును ఆమోదించాయి
- రాష్ట్రపతి 1993, ఏప్రిల్ 20న ఆమోదముద్ర వేశారు
- 73వ సవరణ బిల్లుగా 1993, 24 ఏప్రిల్‌న అమలులోకి వచ్చింది

## ప్రాక్టీస్ ప్రశ్నలు..

**1. 73వ సవరణకు రాష్ట్రపతి ఎప్పుడు ఆమోద ముద్ర వేశారు?**

ఎ) 22 ఏప్రిల్ 1993 బి) 20 ఏప్రిల్ 1993

సి) 23 ఏప్రిల్ 1993 డి) 24 ఏప్రిల్ 1993

**2. జతపరచండి?**

ఎ. పంచాయితీ గణాంకాల కమిటీ 1. 1965–66

బి. పంచాయిత్ రాజ్ ఎన్నికల కమిటీ 2. 1960

సి. పంచాయిత్ రాజ్ ఆర్థిక అధ్యయన కమిటీ 3. 1961

డి.పంచాయిత్ రాజ్ పాలన అధ్యయన కమిటీ 4. 1963

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| ఎ) | 4 | 3 | 1 | 2 |
| బి) | 3 | 4 | 2 | 1 |
| సి) | 1 | 2 | 3 | 4 |
| డి) | 2 | 1 | 4 | 3 |

**3. అశోక్‌మెహతా కమిటీ ముఖ్యమైన సిఫార్సు?**

ఎ) న్యాయ పంచాయిత్‌లను పంచాయితీరాజ్ సంస్థల నుంచి వేరు చేయాలి

బి) గ్రామస్థాయిని ప్రాతిపదికగా తీసుకోవాలి

సి) షెడ్యూల్డ్ కులాలు, తరగతులకు కొంత శాతం సీట్లను కేటాయించాలి

SAKSHI

డి) గ్రామ పంచాయితీలకు ప్రణాళికలలో స్థానం కల్పించాలి

**4. జ్యుడీషియల్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన కమిటీ?**

ఎ) కె. సంతానం　　బి) ఎ.ఆర్. రావు

సి) ఎల్.కె. సింఘ్వీ　　డి) వి.పి. సింగ్

**5. పంచాయితీ సమితులు ఏర్పాటు చేయడానికి కావలసిన జనాభా?**

ఎ) 10,000 నుంచి 15,000 వరకు

బి) 5,000 నుంచి 10,000 వరకు

సి) 15,000 నుంచి 20,000 వరకు

డి) 20,000 నుంచి 30,000 వరకు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| | B | D | A | C | C |

SAKSHI